గజ్జల్ దేవతకు పూజలు

గజ్జల్ దేవతకు పూజలు చేస్తున్న ఆదివాసీ గిరిజనులు

ఇంద్రవెల్లి, జూన్ 11 : మండలంలోని వాల్గోండా గ్రామస్తులతోపాటు ఏజెన్సీలో ఆయా గ్రామాలకు చెందిన ఆదివాసీ గిరిజనులు గజ్జల్ దేవతకు మంగళవారం విత్తనాల తో ప్రత్యేక పూజలు చేశారు. సాగు చేసే అన్ని రకాల పంటలు భాగా పండాలని గజ్జల్ దేవతకు మొక్కుకున్నారు. ఈ కార్య క్రమంలో ఆదివాసీ గిరిజనులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

నగదు అందజేస్తున్న గ్రూప్ సభ్యులు

ఇంద్రవెల్లి, జూన్ 11 : మండలంలోని డోంగర్‌గాం గ్రామానికి చెందిన భార్యాభర్తలు అనక సంతోష్, స్వప్న ఇటీవల పిడుగుపాటుతో మృతి చెందారు. బాధిత కుటుంబ సభ్యులతోపాటు తల్లిదండ్రులను కొల్పోయిన చిన్నారి అనక భానును మంగళవారం అభిమాన్యు అపన్నహస్తం గ్రూప్ నిర్వహకులు మెస్రం శేఖర్‌బాబు గ్రూప్ సభ్యులతో కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా అభిమాన్యు అపన్నహస్తం గ్రూప్ ద్వారా విరాళంగా సేకరించిన 1లక్ష 27వేల261 రూపాయలను అందించారు. ఇటీవల ఎంపల్లి గ్రామానికి చెందిన ఓ చిన్నారి వైద్యం కోసం అభిమాన్యు అపన్నహస్తం గ్రూప్ ద్వారా కేవలం 24గంటల్లో రూ. 86వేలు విరాళంగా సేకరించి అందించడం జరిగిందన్నారు. తల్లిదండ్రులు కొల్పోయిన చిన్నారులతోపాటు నిరుపేద విద్యార్థులకు విద్య, వైద్యం కోసం అభిమాన్యు అపన్నహస్తం గ్రూప్ ద్వారా అదుకోవడానికి ఎప్పటికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కెస్లాపూర్ నాగోబా దేవస్థానం పీఠాధిపతి మెస్రం వెంకట్‌రావ్‌పటేల్, అభిమాన్యు అపన్నహస్తం గ్రూప్ సభ్యులు మెస్రం నాగ్‌నాథ్, తొడసం నాగోరావ్, పెందూర్ దీపక్, మెస్రం లింగు, మరప గంగారాం, ఆత్రం జలింషావ్, ఆత్రం పరమేశ్వర్, పెందూర్ సంతోష్, ఉర్వేత రూప్‌దేవ్, మానిక్‌రావ్, పెందూర్ గణేశ్, తదితరులు పాల్గొన్నారు.

ఇంటి పన్నులు వసూలు చేయాలి

ఖానాపూర్ రూరల్, జూన్ 11: గ్రామాలలో వందశాతం ఇంటి పన్నులు వసూలు చేయాలని ఖానాపూర్ తహసీల్దార్ మామిడి శివరాజ్ పేర్కొన్నారు. ఖానాపూర్ మండలంలోని గొసంపల్లె గ్రామంలో కార్యదర్శి అధ్వర్యంలో ఏర్పాటు చేసిన గ్రామసభకు ఆయన హజరయ్యారు. గత సంవత్సరంలో ఇంటి పన్ను కట్టని వారు చెల్లించాలని అన్నారు. ఈ కార్యక్ర మంలో మాజీ సర్పంచ్ టేకు గంగారాం నాయకులు నామెడ దర్మరాజు, చైర్మన్ అమంద శ్రీనివాస్, భూక్య సురేందర్ , కార్యదర్శి రాజశేఖర్‌లు పాల్గొన్నారు.

గంజాయి విక్రయిస్తే కఠిన చర్యలు

- ఇచ్చోడ సీఐ భూమేశ్
- నేరడిగొండ టోల్‌ప్లాజా వద్ద గంజాయి పట్టివేత

పట్టుకున్న గంజాయి నిందితుడిని చూపిస్తున్న పోలీసులు

నేరడిగొండ, జూన్ 11 : నిషేదిత గంజాయిని అమ్మిన, సాగు చేసిన బాధ్యులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఇచ్చోడ సీఐ భూమేశ్ హెచ్చరించారు. మంగళవారం నేరడి గొండ పోలీస్టేషన్‌లో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలం లోని రోల్‌మామడ టోల్‌ప్లాజా వద్ద నేరడిగొండ పోలీసులు టోల్‌ప్లాజా వద్ద అనుమానాస్పద వ్యక్తి హైదరాబాద్‌కు చెందిన పాపిశెట్టి సంతోష్‌కుమార్‌ను అదుపులోకి తీసుకు న్నారు. వెంటనే ఆయన వద్ద ఉన్న బ్యాగును తనిఖీ చేయగా అందులో గంజాయి ఉన్నట్లు గుర్తించారు. నిందితున్ని పోలీ స్టేషన్‌కు తీసుకొచ్చి విచారించగా సంతోష్‌కుమార్ ఆటో డ్రైవ ర్‌గా పనిచేస్తున్నాడు. ఆటోతో వచ్చే డబ్బులు ఖర్చులకు సరి పోకపోగా గంజాయిని తీసుకెళ్లి హైదరాబాద్‌లో విక్రయిస్తు న్నాడని తెలిపారు. ఇంద్రవెల్లి మండలం దస్నాపూర్ గ్రామా నికి చెందిన సాబ్లె జైతురాం,అమర్‌సింగ్ అనే వ్యక్తులు తీసు కొచ్చి సంతోష్‌కుమార్ ఇచ్చినట్లు తెలిపారు. పట్టుకున్న గంజాయి ఆరున్నర కిలోలు ఉండగా దాని విలువ రూ. 1,65,000 లు ఉందన్నారు. నిందితులు ముగ్గురిపై కేసు నమోదు చేయగా, సంతోష్‌ను అరెస్ట్ చేసినట్లు తెలిపారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు గంజాయి సాగు, విక్రయాలపై ప్రత్యేక నిఘా ఉంచామన్నారు. నిషేదిత మత్తు పదార్థాలతో బావితరాలకు చాలా నష్టం వాటిల్లుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో నేరడిగొండ ఎస్ఐ శ్రీకాంత్, రెవెన్యూ అధికారులు రవీందర్, రాజారాం పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

సోన్, జూన్ 11 : నిర్మల్ మండలం లోని అక్కాపూర్ సబ్‌స్టేషన్ పరిధి లోని విద్యుత్ మరమ్మతుల దృష్ట్యా బుధవారం ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుం దని నిర్మల్ రూరల్ ఏఈ కిశోర్‌కుమార్ తెలిపారు. సెయింట్‌థామస్ స్కూల్ ఏరియా, బృందావనీకాలనీ, వెంకటాపూర్ గ్రామం, పరిసరా శివారులోని రైతులకు విద్యుత్ మర మ్మతుల కారణంగా సరఫరా నిలిపి వేయడం జరుగుతోందని దీనికి సహకరించాలని ఆయన కోరారు.

జిల్లా జైలును సందర్శించిన లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ సభ్యులు

జైలు ఎదుట లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సభ్యులు

ఎదులాపురం, జూన్ 11 : ఖైదీలు లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సిస్టమ్ ద్వారా ఉచిత న్యాయ సహా యం పొందవచ్చని లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ సిస్టమ్ ఉప సహాయ న్యాయవాది అర్జుల్ అశోక్, సహాయ న్యాయవాది ఉమే ష్‌రావు డోలే అన్నారు. మంగళవారం జిల్లా జైలును సందర్శించి ఖైదీలతో మాట్లాడివారి సమస్యలను , కేసుల వివరాలను తెలుసుకున్నారు. కారాగా రంలోని ఖైదీలు ఎదైన కేసులో బెయిల్ కోసం దరఖాస్తు చేసేటప్పుడు వారి ఆర్థిక స్థితి, అక్షరాస్యత ఆధారంగా వివిక్ష చూపకూడదని, పరిస్థితిని బట్టి కొన్ని కఠినమైన షరతులను సడలించడానికి లీగల్ ఎయిడ్ డిఫెన్స్ సిస్టమ్ పనిచే స్తుందన్నారు. ఖైదీ న్యాయ సేవలను పొందేందుకు అర్హులని తెలిపారు. వారితో పాటు జైలు అధికారి కృష్ణ ,సిబ్బంది ఉన్నారు.

పాఠశాల ఎదుట 1995-96 బ్యాచ్ విద్యార్థులు

పూర్వ విద్యార్థుల సందర్శన

కుంటాల, జూన్, 11 : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాత భవనం శిథిలావస్థకు చేరుకోవడంతో దాని స్థానంలో మన ఊరు మన బడి పథకం కింద కొత్త భవనం నిర్మాణం చివరి దశకు వచ్చింది. త్వరలో కూల్చివేయనున్న పాత పాఠశాల భవనాన్ని చూసేందుకు 1995-96 బ్యాచ్ విద్యార్థులు మంగళవారం సందర్శించారు. పాఠశాల ఎదుట ఫొటోలు దిగి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు.

గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకుందాం

భైంసాటౌన్, జూన్, 11 : గ్రామాలను పరి శుభ్రంగా ఉంచుకుందామని ఎంపీడీవో సుధాకర్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని దేగాం గ్రామంలో పర్యటిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతను పాటించిన ప్పుడే రోగాలు దరిచేరవన్నారు. గ్రామాల్లోని వార్డుల్లో ప్రజలకు పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించాలన్నారు. ఆయన వెంట పంచాయతీ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

విద్యుత్ షాక్‌తో గొర్రె మృతి

తాంసి, జూన్ 11 : మండలంలోని కప్పర్లలో మంగళ వారం గొర్రెలు పశుగ్రాసానికి వెళ్లి తిరిగి వస్తుండగా మొబైల్ టవర్ వద్ద ఉన్న విద్యుత్ ఎర్థింగ్ తీగకు గొర్రె తగలడంతో మృతి చెందిందని బాధితుడు తెలిపాడు. గొర్రె విలువ రూ.11 వేలు ఉటుందని, ప్రభుత్వం నష్టపరిహారం ఇప్పించాలని రైతు కోరుతున్నాడు.

ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

నర్సాపూర్ జి, జూన్ 11: మండలంలోని చాకపల్లి వ్యవ సాయ భూముల నుంచి అక్రమ ఇసుక రవాణతో దారి చెడిపోయి, వ్యవసాయ పనులకు ఇబ్బంది కలుగుతుం దని రైతులు శ్రీను, విలాస్, షాబొద్దిన్ ట్రాక్టర్ లను అడ్డు కున్నారు. ఆర్ఐ సుమలత రెండు ఇసుక ట్రాక్ట ర్‌లను పట్టుకుని తహసీల్దార్ కార్యాలయానికి తరలించారు.

రైలు ప్రమాదంలో వ్యక్తికి తీవ్రగాయాలు

ఎదులాపురం, జూన్ 11 : ఆదిలాబాద్ రైల్వే స్టేషన్‌లో మంగళవారం గుర్తు తెలియని రైలు డీకొని ఒక వ్యక్తికాలు పూర్తిగా తెగిపోయింది. మహాలక్ష్మివాడకు చెందిన అమృత్(55) అనే వ్యక్తి పట్టాలు దాటే సమయంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. దీంతో ఆయన ఎడమకాలు తొడ వద్ద నుంచి పూర్తిగా తెగిపోయింది. సమాచార అందుకున్న 108 సిబ్బంది విఠల్, రేఖా సంఘటన స్థలానికి వెళ్లి క్షతగాత్రుడికి రిమ్స్ దవాఖానకు తరలించారు.

రాష్ట్రస్థాయి నృత్య పోటీల్లో ప్రతిభ

నిర్మల్ అర్బన్, జూన్ 11 : మంచిర్యాల జిల్లాలో నృత్య సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి నృత్య పోటీల్లో నిర్మల్ వెన్నెల డ్యాన్స్ అకాడమీ కళాకారులు సత్తా చాటారు. జూనియర్ సోలో డాన్స్‌లో శ్రీ మహిత రాష్ట్ర స్థాయి రెండో స్థానాన్ని జూనియర్ డ్యూయెట్ పోటీల్లో శ్రీ మహిత, అనివిక రాష్ట్ర స్థాయి ప్రథమ బహుమతి, సీనియర్ విభాగంలో వెన్నెల డ్యాన్స్ తృతీయ స్థానంలో నిలిచారు. ప్రతిభ కనబర్చిన వీరికి నిర్వాహకులు బహుమతులను, ప్రశంసా పత్రాన్ని అందించారు.కార్యక్రమంలో నిత్య కళా సమాఖ్య అధ్యక్షుడు మధు, డ్యాన్స్ అకాడమీ డైరెక్టర్ దన్ రాజ్ తదితరులున్నారు.

బీఎల్‌వోలకు పారితోషికం వెంటనే చెల్లించాలి

నిర్మల్ చైన్‌గేట్, జూన్, 11 : ఇటీవల జరిగిన శాసనసభ, పార్లమెంట్ ఎన్ని కలలో విధులు నిర్వహించిన బీఎల్‌వోలకు వెంటనే పారితోషికం చెల్లించాలని ఖానాపూర్, పెంబి, దస్తూరాబాద్‌కు చెందిన బీఎల్‌వోలు మంగళవారం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్ని కలు ప్రశాంతంగా పూర్తయినా ఇంతవరకు పారితోషికం చెల్లించలేదని పేర్కొ న్నారు. సూతన జీవో ప్రకారం పారితోషికం చెల్లించాలన్నారు. చాలీచాలని జీతాలు ఉన్నాయన్నారు. టీఏ, డీఏ భత్యం చెల్లించడం లేదన్నారు. ఈ కార్యక్ర మంలో తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్, ఆయా వర్కర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షురాలు గుడిసె సంపూర్ణ, వరలక్ష్మి, లీలారాణి, బీఎల్‌వోలు పాల్గొన్నారు.



సంక్షిప్త వార్తలు

హెబ్బే జలపాతంలో పడి హైదరాబాదీ దుర్మరణం

చిక్కమగళూరు (కర్ణాటక), జూన్ 11: కర్ణాటకలోని హెబ్బే జలపాతానికి విహారయా త్రకు వెళ్లిన హైదరాబాద్ యువకుడు ప్రమాదవశాత్తు అందులో పడి మరణించాడు. హైదరాబాద్‌కు చెందిన శ్రవణ్ (25) స్నేహితుడితో కలిసి కర్ణాటకకు విహారయాత్రకు వెళ్లాడు. సోమవారం బైక్‌ను రెంట్‌కు తీసుకొని కెమ్మనగుండి సమీపంలోని హెబ్బే జల పాతం వద్దకు వెళ్లారు. కొన్ని రోజులుగా వానలు పడుతుండంతో జలపాతం వద్ద ప్రవాహం ఉధృతంగా ఉన్నది. ఇద్దరికీ ఈత రానప్పటికీ సెల్ఫీ తీసుకోవడానికి ప్రయ త్నిస్తూ కాలుజారి నీటిలో పడిపోయారు. నీటిలో మునిగేంత లోతు లేనప్పటికీ కాలుజా రినప్పుడు శ్రవణ్ తల బండరాయికి తగిలింది. తీవ్రంగా గాయపడిన శ్రవణ్‌ను సమీప ప్రభుత్వ దవాఖానకు తరలించగా, అప్పటికే చనిపోయినట్టు వైద్యులు ధ్రువీకరించారు.

యెమెన్‌లో బోటు మునక.. 49 మంది మృతి

కైరో, జూన్ 11: యెమెన్ సముద్రతీరంలో వలస కార్మికుల (శరణార్థులు)బోటు ప్రమాదవశాత్తు మునిగిపోయింది. ఈ ప్రమాదంలో 49 మంది చనిపోగా, మరో 140 మంది గల్లంతైనట్టు ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ వలసల సంస్థ మంగళవారం వెల్ల డించింది. సోమాలియాలోని ఉత్తర తీరం నుంచి 260 మంది సోమాలిస్, ఇథియోపి యన్లను తీసుకొని గల్ఫ్ ఆఫ్ ఎడెన్ మీదుగా బోటు బయలుదేరింది. 320 కిలోమీటర్ల సముద్ర ప్రయాణమార్గంలో బోటు యెమెన్ దక్షిణతీరంలో సోమవారం మునిగిపోయిం దని ఆ సంస్థ తెలిపింది. ఇప్పటివరకు 71 మందిని రక్షించినట్టు పేర్కొన్నది.

విమాన ప్రమాదంలో మలావీ ఉపాధ్యక్షుడి మృతి

బ్లాంటైర్ (మలావీ), జూన్ 11: ఆఫ్రికా దేశం మలావీలో విమానం అదృశ్యమైన ఘటన విషాదాంతమైంది. ఆ విమానం పర్వత ప్రాంతంలో కుప్పకూలటంతో అందులో ప్రయాణిస్తున్న మలావీ ఉపాధ్యక్షుడు సహా 10 మంది దుర్మరణం చెందారు. విమాన ప్రమాదంలో ఉపాధ్యక్షుడు సౌలోస్ చిలిమా మృతిచెందారని దేశ అధ్యక్షుడు లజారస్ చక్వేరా మంగళవారం ప్రకటించారు. విమానం గల్లంతైన ప్రదేశాన్ని గుర్తించామని, శక లాల్లో ఎవరూ ప్రాణాలతో లేరని ఆయన వెల్లడించారు.

టిబెట్‌లో 30 ప్రాంతాలకు భారత్ కొత్త పేర్లు

న్యూఢిల్లీ, జూన్ 11: టిబెట్‌లో 30 ప్రాంతాలకు భారత ప్రభుత్వం కొత్త పేర్లను ఖరారు చేసింది. టిబెట్‌లోని 11 నివాస ప్రాంతాలు, 12 పర్వతాలు, 4 నదులు, ఒక సరస్సు, ఒక పర్వత మార్గం, ఓ భూభాగానికి.. పేర్ల మార్పును ఎన్డీయే సర్కార్ మంగళవారం ఆమో దించింది. చారిత్రక పరిశోధన, భారత్‌లో కలిసిపోయిన టిబెట్ అనుబంధ ప్రాంతం ఆధా రంగా ఈ పేర్లను మార్చుతున్నట్టు భారత్ తాజాగా పేర్కొన్నది. దీనిని పరిగణనలోకి తీసు కొని భారత సైన్యం త్వరలో సరిహద్దు మ్యాప్‌లను విడుదల చేయనున్నది. అరుణాచల్‌పై చైనా మ్యాప్‌లు విడుదల చేయటానికి దీటుగా భారత్ ఈ చర్యను చేపట్టినట్టు తెలుస్తున్నది.

పెరిగిన షెన్‌జెన్ వీసా ఫీజు

న్యూఢిల్లీ, జూన్ 11: పెరిగిన షెన్‌జెన్ వీసా ఫీజు మంగళవారం నుంచి అమల్లోకి వచ్చింది. ఈ వీసా ద్వారా యూరోపియన్ యూనియన్(ఈయూ)లోని 29పైగా దేశా లకు వీసా లేకుండా ప్రయాణించవచ్చు. తాజా పెంపు ప్రకారం పెద్దలు రూ.7,267-8,175; పిల్లలు రూ.3,633-4,087 ఫీజుగా చెల్లించాల్సి ఉంటుంది. యూకే, యూఎస్, ఆస్ట్రేలియా దేశాలు వసూలు చేసే వీసా ఫీజులతో పోలిస్తే తాము పెంచిన వీసా ఫీజులు తక్కువేనని ఈయూ తెలిపింది. షెన్‌జెన్ వీసా ద్వారా ఆరు నెలలలోపు ఒకసారి 90 రోజులపాటు ఈయూ దేశాల్లో బస చేయవచ్చు. ఈ వీసా కేవలం పర్యాటకులకు, కుటుంబ సందర్శనలకు మాత్రమే వర్తిస్తుంది. ఈయూలో ఉద్యోగాలు చేసేవారికి వర్తిం చదు. ఐర్లాండ్, సైప్రస్ మినహాయించి మిగతా అన్ని ఈయూ సభ్య దేశాల్లో షెన్‌జెన్ వీసా చెల్లుబాటు అవుతుంది. ఈయూలో లేని నార్వే, స్విట్జర్లాండ్, ఐస్‌ల్యాండ్, లిచెన్ స్టీన్ దేశాల్లో సైతం ఈ వీసాను అనుమతిస్తారు.

అమెరికా నగరాలకు భూకంపాల ముప్పు

న్యూయార్క్, జూన్ 11: అమెరికాలోని ప్రధాన నగరాలకు భారీ భూకంపాల ముప్పు పొంచిపుందని తాజా అధ్యయనం హెచ్చరించింది. భూమిపై అత్యంత శక్తివంతమైన భూకంపాలు ఏర్పడుతున్న 'కాస్కాడియా సబ్‌డక్షన్ జోన్' (సీఎస్‌జెడ్)పై పరిశోధన జరి పిన సైంటిస్టులు ఈ విషయాన్ని వెల్లడించారు. 'సీఎస్‌జెడ్'లో వచ్చే భూకంపాలు.. తీర ప్రాంతంలో 100 అడుగుల ఎత్తులో సునామీలు ఏర్పడటానికి దారితీస్తాయి. అమెరికా లోని ఉత్తర కాలిఫోర్నియా నుంచి కెనడాలోని బ్రిటిష్ కొలంబియా వరకు విస్తరించిన భాగోళిక ప్రాంతాన్ని సైంటిస్టులు 'కాస్కాడియా సబ్‌డక్షన్' (సీఎస్‌జెడ్)గా పేర్కొన్నారు. ఇది ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన భూకంపాలు, సునామీలు సంభవించే ప్రాంతంగా సైంటిస్టులు చెబుతున్నారు.

ఎంఆర్ఐ పరీక్ష ఇక చౌక

- 18 లక్షలకే స్కానింగ్ యంత్రం
- హాంకాంగ్ శాస్త్రవేత్తల అభివృద్ధి
- తగ్గనున్న ఎంఆర్ఐ స్కాన్ ధర

బెంగళూరు, జూన్ 11: హాంకాంగ్ యూని వర్సిటీకి చెందిన శాస్త్రవేత్తల బృందం చౌకైన మాగ్నెటిక్ రెసొనెన్స్ ఇమేజింగ్(ఎంఆర్ఐ) యంత్రాన్ని తయారుచేసింది. ఇప్పుడు విని యోగంలో ఉన్న ఎంఆర్ఐ యంత్రాలతో పోలిస్తే దాదాపు 50 రెట్లు తక్కువ ధరకే దీన్ని తయారుచేసే అవకాశం ఉంటుందని శాస్త్రవేత్తలు తెలిపారు. ఈ యంత్రం అందు బాటులోకి వస్తే ఎంఆర్ఐ స్కానింగ్ ధర కూడా భారీగా తగ్గే అవకాశం ఉంది. ప్రస్తుతం అత్యంత ఖరీదైన వైద్య పరీక్షల్లో ఎంఆర్ఐ స్కానింగ్ ఒకటి. గుండె, మెదడు, ఎముకల సంబంధ సమస్యలను తెలుసుకో వడానికి, క్యాన్సర్లను గుర్తించడానికి వైద్యులు ఎక్కువగా పేషెంట్లకు ఎంఆర్ఐ స్కానింగ్ చేయిస్తారు. ఎంఆర్ఐ చేయించ డానికి దాదాపుగా రూ.7 వేల నుంచి రూ.15 వేల వరకు ఖర్చు అవుతుంది. కొన్నిచోట్ల ఇంతకంటే తక్కువ ధరకు చేస్తు న్నప్పటికీ ఇందుకోసం వెయిటింగ్ పీరియడ్ ఎక్కువగా ఉంటుంది. ఎంఆర్ఐ పరీక్షకు ఇంత ఎక్కువ ధర ఉండటానికి ప్రధాన కారణం ఈ పరీక్ష చేసే యంత్రం ఖరీదైనది కావడమే. మన దేశంలో 3-టీ ఎంఆర్ఐ మెషీన్ ధర దాదాపుగా రూ.9 కోట్ల నుంచి రూ.13 కోట్ల వరకు ఉంటుంది. దీనికి అవసరమైన సదుపాయాల కోసం మరింత ఖర్చు అవుతుంది. ఇంత భారీ ధర పెట్టి ఎంఆర్ఐ యంత్రం కొనుగోలు చేయడం వల్ల పరీక్షకు సైతం ఎక్కువగా ధర వసూలు చేస్తున్నారు.

ధర తక్కువ.. నిర్వహణ సులభం

ధర ఎక్కువగా ఉండటం వల్ల పేదలు అవసరమైనప్పుడు ఎంఆర్ఐ పరీక్ష చేయించుకోలేకపోతు న్నారు. ఈ పరిస్థితిని గుర్తించిన హాంకాంగ్ యూనివర్సిటీ శాస్త్రవేత్తలు ఈ కొత్త ఎంఆర్ఐ యంత్రాన్ని తయారుచేశారు. దీని ధర దాదాపు 22 వేల డాలర్లు ఉంటుంది. భారతీయ కరె న్సీలో ఇది రూ.18.4 లక్షలు. తక్కువ సామర్థ్యం గల 0.05 టెస్లా(టీ) అయస్కాంతాలతో ఈ కొత్త ఎంఆర్ఐ యంత్రాన్ని తయారుచేశారు. సాధారణ ఎంఆర్ఐ యంత్రాన్ని ప్రత్యేక రక్షణ కలి గిన గదిలో ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. ఇందులోని అయస్కాంతాలను చల్లబరిచేందుకు లిక్విడ్ హీలియం వాడతారు. దీనికి విద్యుత్తు సదుపాయం కూడా వేరుగా ఇవ్వాల్సి ఉంటుంది. ఈ కొత్త ఎంఆర్ఐ యంత్రాన్ని మాత్రం సాధారణ గదిలోనే ఏర్పాటు చేయవచ్చని, దీనికి హీలియం కూలెంట్ అవసరం లేదని, మామూలు విద్యుత్తు ఔట్‌లెట్‌తోనే వినియోగించవచ్చని శాస్త్రవేత్త డాక్టర్ ఎడ్‌వూ తెలిపారు. దీని ధర తక్కువ అని, నిర్వహణ సులభమని, విద్యుత్తు వినియోగం కూడా తక్కువేనని తెలిపారు. అయితే, 3టీ ఎంఆర్ఐ యంత్రంతో పోలిస్తే ఈ 0.05టీ ఎంఆర్‌టీ యంత్రంలో ఇమేజ్ నాణ్యత తక్కువగా ఉంటుందని పలువురు వైద్యులు అభిప్రాయ పడుతున్నారు. దీనికి పరిష్కారంగా ఏఐని వినియోగిస్తున్నామని, ఏఐ ద్వారా ఇమేజ్ నాణ్య తను పెంచొచ్చని ఎడ్‌వూ చెప్తున్నారు.

కన్నడ నటుడు దర్శన్ అరెస్ట్

- హత్య కేసులో అదుపులోకి
- నటి పవిత్ర గౌడ కూడా అరెస్ట్
- పవిత్రపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తిని హత్య చేసినట్టు ఆరోపణలు

బెంగళూరు, జూన్ 11: ప్రముఖ కన్నడ నటుడు దర్శన్ తూగుదీప ఓ హత్య కేసులో అరెస్ట్ అయ్యారు. తన సహచర నటి పవిత్ర గౌడపై అనుచిత వ్యాఖ్యలు చేశాడన్న కోపంతో రేణుకాస్వామి అనే వ్యక్తిని హత్య చేశాడన్న ఆరోపణలపై ఛాలెంజింగ్ స్టార్‌గా పేరొందిన దర్శన్‌ను మంగళవారం పోలీ సులు మైసూరులోని ఒక హోటల్‌లో అరెస్ట్ చేశారు. ఈ కేసులో నటి పవిత్రతోపాటు మరో 11 మందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారిని బెంగళూరు మెజి స్ట్రేట్ కోర్టులో హాజరుపర్చగా ఆరు రోజుల పోలీస్ కస్టడీ విధించారు. ఒక ఫార్మా కంపె నీలో పనిచేస్తున్న రేణుకాస్వామి.. సామా జిక మాధ్యమంలో నటి పవిత్రా గౌడపై అ వమానకర రీతిలో వ్యాఖ్యలు చేయడంతో అతడిని హత్య చేసినట్టు పోలీసులు అను మానిస్తున్నారు.

హత్య చేసి.. మురికి కాల్వలో పడేసి..

ఈ నెల 9న స్వామి మృతదేహం దొరికింది. కామాక్షి పాలస్య పోలీస్ స్టేషన్ పరిధిలోని పత్తంగెర్‌లోని ఒక షెడ్‌లో రేణుకాస్వామిని హత్య చేసి, మృత దేహాన్ని ఒక మురికి నీటి డ్రెయిన్‌లో పడే శారు. పోలీసులు సీసీ టీవీ ఫుటేజ్, ఇతర సాంకేతిక ఆధారాలతో అనుమానితులు 11 మందిని అరెస్ట్ చేశారు. వారి స్టేట్‌మెంట్‌లు ఆధారంగా దర్శన్, పవిత్రలను మంగళ వారం అరెస్ట్ చేశారు. ఈ హత్యలో దర్శన్ నేరుగా పాల్గొన్నారా? లేక హత్య కుట్రలో భాగస్వామిగా ఉన్నారా? అన్నది దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు. కరియా, క్రాంతివీర, సంగొల్లి రాయన్న, నవగ్రహ, సారథి, మెజిస్టిక్, బుల్‌బుల్ వంటి విజయ వంతమైన చిత్రాల్లో దర్శన్ నటించారు. అరెస్టు నేపథ్యంలో దర్శన్ ఇంటి వద్ద పోలీ సులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

అక్రమ తుపాకీ కేసులో బైడెన్ కుమారుడు దోషి

దేశాధ్యక్షుడి కొడుక్కి శిక్ష పడటం ఇదే తొలిసారి

న్యూయార్క్, జూన్ 11: అక్రమంగా తుపా కీని కలిగి ఉన్నాడన్న ఆరో పణలకు సంబంధించిన మూడు కేసుల్లో అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ కుమారుడు హంటర్ బైడె న్‌ను న్యాయస్థానం దోషిగా నిర్ధారించింది. అయితే అతనికి విధించే శిక్షను ఇంకా ప్రకటించ లేదు. సాధారణంగా దోషిగా నిర్ధారించిన 120 రోజుల్లో నిందితుడికి శిక్ష విధి స్తారు. కాగా, ఒక దేశ అధ్యక్షుడి కుమారుడికి కేసులో శిక్ష పడటం అమెరికా చరిత్రలో ఇదే ప్రథమం. మారణాయుధం కొనేటప్పుడు తన దగ్గర ఉన్న మాదకద్రవ్యం గురించి అబద్ధం చెప్పా డని హంటర్ బైడెన్‌పై మొదటి అభియోగం. ఈ కేసులో అతడు 10 ఏండ్ల పాటు శిక్షను ఎదుర్కొనే అవకాశం ఉంది. అలాగే రెండో కేసులో ఐదేండ్లు, మూడో కేసులో మరో పదేండ్లు శిక్ష పడవచ్చు. అయితే న్యాయస్థానం ఇచ్చే ఏ తీర్పునైనా అంగీక రిస్తానని, న్యాయవ్యవస్థను గౌరవిస్తానని జో బైడెన్ ఈ సందర్భంగా పేర్కొన్నారు.

SUPER HIT.. నేడే చూడండి
GREEN GOLD STUDIOS
ఛోటా భీమ్
ధమాకా
ఎఎంబి - గచ్చిబౌలి 10.55 AM
ఎఎఎ - అమీర్‌పేట్ 10.55AM
లక్ష్మీకళ - మూసాపేట్ 10.20PM
ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్
పివిఆర్ ఆర్.కె ఎ/సి - బంజారాహిల్స్
పివిఆర్ సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 4.50PM
పివిఆర్ ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 11.30AM
పివిఆర్ నెక్సస్ మాల్ - కూకట్‌పల్లి 4.25PM
పివిఆర్ గలేరియా - పంజాగుట్ట 7.10PM
పివిఆర్ పివిఆర్ - ఎర్రమంజిల్ 11.20AM
పివిఆర్ పివిఆర్ - మూసారంబాగ్ 11.10AM
పివిఆర్ ప్రెస్టన్ ప్లేమ్ ఎ/సి - గచ్చిబౌలి
పివిఆర్ ఐకాన్ - హైటెక్ సిటీ 11.10AM
పివిఆర్ ATRIUM మాల్ -గచ్చిబౌలి
పివిఆర్ ఎస్2 ఎ/సి - మల్లాపూర్
Cinepolis లులు మాల్ ఎ/సి - కూకట్‌పల్లి
Cinepolis CCPL ఎ/సి - మల్కాజ్‌గిరి
Cinepolis డి.ఎస్.ఎల్ - ఉప్పల్ 2.35PM
Cinepolis మంత్రామాల్ - అత్తాపూర్
Cinepolis సుధ ఎ/సి- శాలిబండ
మీరజ్ సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్
మీరజ్ సినిమాస్ - ఐడిపిఎల్ 11.00AM
మీరజ్ సినిమాస్ - చందానగర్ 11.00AM
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
లక్ష్మివరసింహ - మియాపూర్
పివిఆర్ యస్2 - వరంగల్
SVC సినిమాస్ - మంచిర్యాల
ముక్తాఎ2 ఎ/సి - కరీంనగర్
SVC ప్రతిమా ఎ/సి - కరీంనగర్
ఏషియన్ శ్రీదేవి - హన్మకొండ
SVC సినిమాస్ ఎ/సి - గద్వాల్
సినీపొలిస్ ఇన్‌ఫినిమియా - ఖైరతాబాద్
ప్వవ్వ కాంప్లెక్స్ - కాటేద